

ఉచిత దంతవైద్య శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు

హెష్విత మల్టీ స్పెషాలిటీ దంత వైద్య శాల వారి ఆధ్వర్యంలో కందుకూరు పట్టణం,కోవూరు రోడ్‌లో సాయిబాబా ఆలయం వద్ద పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. నిర్వాహకులు డాక్టర్ పాలడుగు దేవి నవ్య,డాక్టర్ గౌతమ్ నెప్పాలలు పాల్గొని స్థానిక ప్రజలకు,చిన్నారులకు దంత పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసారు.అనంతరం శిబిరంలోప్రజలకు దంత ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన చికిత్సలపై సూచనలు తెలిపారు. మాట్లాడుతూ వైద్య శిబిరం ద్వారా ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉంద న్నారు. హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యసేవలందిస్తున్న దృశ్యం

ప్రమాదకర పరిశ్రమలు మాకొద్దు..!

బాధిత ప్రాంతాల్లో సిపిఎం నాయకుల పర్యటన - కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి- దగదర్తి

మండలంలోని ఊచగుంటపాలెం, చౌటపుత్తేడు, పిగిలిపాలెం గ్రామాల ప్రజలు పట్టెడన్నం తినాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం మంజూరు చేసిన భూములను 1997లో పరిశ్రమలు నెలకొల్పుతామంటూ బలవంతంగా లాక్కున్న భూముల్లో ప్రస్తుతం ప్రజారోగ్యాన్ని ఫణంగా పెట్టి హానికర పరిశ్రమలను నెలకొల్పాలనుకోవడం ఎంత వరకు సమంజసమని సిపిఎం జిల్లా కార్యదర్శి మాల రమేష్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఆదివారం సిపిఎం నాయకులు ప్రభుత్వం ఏర్పాటు చేయబోయే ఇథనాల్ పరిశ్రమల ప్రభావిత గ్రామాల్లో పర్యటించారు. ఇథనాల్ పరిశ్రమల వల్ల జరిగే దుష్పరిణామాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ 1997లో అప్పటి ఇఫ్కో ఛైర్మన్‌గా ఉన్న పెళ్లకూరు రామచంద్రారెడ్డి హయాంలో ఎరువుల కర్మాగారం నిర్మించాలన్న ప్రతిపాదనతో సుమారు 2,300 ఎకరాల భూమిని జాతీయ రహదారికి ఇరువైపులా అత్యంత విలువైనపట్టా భూమిని సేకరించారన్నారు. అప్పట్లో డి ఫామ్, సిజెఎఫ్ఎస్,అసైన్మెంట్ భూములకు పరిహారం లేదని, ఎరువుల కర్మాగారంలో ఉపాధి చూపుతామంటూ పేదల వద్ద నుండి భూమిని లాక్కున్నారన్నారు. ప్రజారోగ్యాన్ని ఫణంగా పెట్టి విష కాలుష్యాన్ని వెదజల్లే ఇథనాల్ ఫ్యాక్టరీలను నెలకొల్పే యాజమాన్యాలు, రాష్ట్ర ప్రభుత్వం వాటి వల్ల కలిగే నష్టాలను ప్రజలకు చెప్పకుండా దాచడంలో గల ఆంతర్యం ఏమిటో అర్థం కావడంలేదన్నారు.ఈనెల 30న పరిశ్రమల స్థాపన కోసం చేపట్టే ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకొని తీరుతామన్నారు. తెలంగాణలో నెలకొల్పాలనుకున్న పరిశ్రమలను అక్కడి ప్రజలు అడ్డుకోవడంతో రాష్ట్ర ప్రభుత్వంలోని కొందరు పెద్దలతో కుమ్మక్కై ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా పరిశ్రమలను స్థాపించి, తద్వారా రూ. కోట్లు గడించేందుకు కార్పొరేట్ సంస్థలు పన్నిన పన్నాగాన్ని అడ్డుకుని తీరు తామన్నారు. జక్కేపల్లి ఇథనాల్ ప్లాంట్ దుర్భర అనుభవం ఇందుకు ఓ ఉదాహరణ అన్నారు. ఇథనాల్ పరిశ్రమ కారణంగా ఫార్మల్ డిహైడ్, ఇథనాలు రసాయనాల విడుదల కారణంగా కేన్సర్, శ్వాస సంబంధిత వ్యాధుల భారినపడ్డ ప్రజలు మత్యు రోగాల బారిన పడతారు అన్న విషయాన్ని పరిశ్రమల యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం జరిగే నష్టాల గురించి ప్రజలకు వివరించాల్సిన అవసరముందన్నారు. పరిశ్రమ స్థాపన కారణంగా లక్షలాది లీటర్ల లీటర్ల నీటి వృథా వ్యవసాయ భూములను బీడు భూములుగా మార్చుతుందన్నారు. కూలీలకు ఉపాధి లేక కరువు భారిన పడటం వంటి అకృత్యాలు జరుగుతాయన్నారు. గతంలో కిసాన్ సెజ్ ప్రాంతంలో కోకోకోలా కంపెనీకి నీటి విడుదల కోసం నిర్మించిన పైపులైనుతోనే ప్రస్తుతం ఇథనాలు ఫ్యాక్టరీ నడిపించాలన్న దురాలోచనతో ఉన్నారన్నారు. గతంలో ఆ పైపులైనుతో కోకో కోలా కంపెనీకి నీటి విడుదల విషయంలో రాజకీయ పార్టీలన్నీ ఏకమై ఫ్యాక్టరీ నిర్మాణాన్ని అడ్డుకున్న విషయం అధికారులు ప్రజా ప్రతినిధులు గుర్తించాల్సి ఉందన్నారు. కొడవలూరు మండలం. రాచర్లపాడు రేగడచెలిక గ్రామాలు, దగదర్తి మండలంలోని ఊచగుంటపాలెం, చౌటపుత్తేడు, తడకలూరు గ్రామాల పరిధిలో జరిపిన భూసేకరణలో సింహ భాగం డి ఫామ్ అసైన్మెంట్ సీజేఎఫ్ యస్ భూములకు పరిహారం ఇవ్వకుండానే భూములను స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ ఏడు గ్రామాల ప్రజలు అప్పటి నుంచి నేటి వరకు వివిధ కోర్టుల్లో తమకు పరిహారం అందజేయాలని కాళ్లు అరిగేలా తిరుగుతున్న కనికరించే వారే లేరన్నారు. ప్రస్తుతం గాయత్రి రెన్యూవబుల్ ఇథనాలు ప్లాంట్, వంశీ బయో ఇథనాల్ ప్లాంట్ పేరుతో రెండు పరిశ్రమలు నెలకొల్పేందుకు పరిశ్రమ యాజమా న్యాలు, రాష్ట్ర ప్రభుత్వం ఉవ్విళ్లూరుతుండగా ప్రజల పరిస్థితి మాత్రం ముందు ఊబి వెనుక పులి అన్నట్లుగా ఉందన్నారు. ఇథనాలు పరిశ్రమ ఏర్పాటు కారణంగా అసిటాల్డిహైడ్, ఫార్మల్ డిహైడ్, అక్రోలిన్ వంటి ప్రమాదకర రసాయనాలు ప్రజలను అనారోగ్య పరిస్థితులకు దారితీస్తాయి అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రమాదకర పరిశ్రమలను నెలకొల్పాలన్న ఆలోచనలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఆ ఆలోచన మానుకొని వ్యవసాయదారిత పరిశ్రమలను నెలకొల్పే దిశగా చర్యలు చేపట్టే వరకు ఉద్యమం కొనసాగిస్తామన్నారు కరపత్రాలు గ్రామాల్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గోను దయాకర్, వడ్డెర వత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గుంజి దయాకర్, కొడవలూరు సిపిఎం మండల కార్యదర్శి మా బాషా, నగేష్ పాల్గొన్నారు.

ఊచగుంటపాలెంలో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, తదితరులు

నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) ను నేడు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం లో నిర్వహి స్తున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అర్జీదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న అధికారులు

పశుపోషకులకు అవగాహన

ప్రజాశక్తి - వలేటివారిపాలెం : పశుసంవర్ధక శాఖలో పాడి రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలపై సిబ్బంది అవగాహన కల్పించాలని పశుసంవర్ధక శాఖ కందుకూరు ఉపసంచాలకులు డాక్టర్ గట్టుపల్లి శ్రీధరరావు ఆదేశించారు. శనివారం స్థానిక పశు సంవర్ధక శాఖ ఎడి కార్యాలయంలో వలేటివారిపాలెం, లింగసముద్రం మండలాల పశువైద్య సహాయకులు, సిబ్బందికి నెలవారీ సమీక్ష నిర్వహించారు.డిడి శ్రీధర్ రావు మాట్లాడుతూ ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారక వీర్యం వాడటం వల్ల కలిగే ప్రయోజనాలను సిబ్బందికి వివరించారు. పశు సంవర్ధక శాఖ వలేటివారిపాలెం అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎంతోటి చెన్నకేశవులు, కోవూరు, పోకూరు, చిన్నపవని పశువైద్యాధికారులు డాక్టర్ వై శ్రీకాంత్, డాక్టర్ సుదర్శి సుధాకర్, డాక్టర్ బి సుబ్రహ్మణ్యం, మొగిలిచర్ల జేవివో బి రమణయ్య, పశు వైద్య సహాయకులు పాల్గొన్నారు.

పేదల ఇళ్ల నిర్మాణంపై

సిఎం చంద్రబాబు కట్టు కథలు..!

మాజీ మంత్రి 'కాకాణి'

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

చంద్రబాబు పేదల ఇళ్ల నిర్మాణ విషయంలో ఇప్పటివరకు చెప్పినవన్నీ అబద్ధాలేనని అంటూ, ఆధారాలతో సహా మీడియా ముందు కాకాణి. గోవర్ధన్‌రెడ్డి పేర్కొ న్నారు. ఆదివారం జిల్లా వైసిపి కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ హయాంలో ఇళ్ల నిర్మాణం యజ్ఞంలా సాగిందన్నారు. ఇళ్లు కాదు ఊర్లు నిర్మించామని, ఇళ్ల స్థలాలు ఇచ్చి, కాలనీలు పూర్తి చేసిన వైనం ఫోటోలతో సహా కళ్లకు మీడియా ముందు ప్రదర్శించారు. చంద్రబాబు తాను కట్టినట్లు ఇళ్లను, క్రెడిట్ ను తన ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేశారన్నారు. నవంబర్ 12వ తేదీన 3లక్షల ఇళ్ల గహ ప్రవేశాలు అంటూ దండోరా వేసుకున్నారని,జిల్లాలో 19,678 ఇళ్లు నిర్మించి, పేద కుటుంబాలకు కేటాయిస్తున్నామని ప్రకటనలు చేశారన్నారు. నెల్లూరు జిల్లాలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక, ఇళ్ల నిర్మాణం ఎలా సాగిందో, క్షేత్ర స్థాయిలో పరిశీలించడంతో పాటు, అధికారుల నుండి వివరాలు సేకరించి, "కేస్ స్టడీ" చేపట్టామన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో కట్టి, పేదలు నివాసం ఉంటున్న ఇళ్లను టిడిపి నాయకులు తమ ఖాతాలో వేసుకున్న వైనం గమనించామన్నారు. జగన్మోహన్ రెడ్డి పేదల కోసం నిర్మించిన కాలనీలలో కూటమి ప్రభుత్వం కనీస వసతులు కల్పించకుండా గాలికి వదిలేసిందని విమర్శించారు.



మీడియాతో మాట్లాడుతున్న కాకాణి

కానిస్టేబుల్ రక్తదానం..

ప్రజాశక్తి-కందుకూరు

విజయవాడలోని ఆయుష్ ఆస్పటల్‌లో చికిత్స పొందుతున్న ఒక పేషెంట్ కి హార్ట్ సర్జరీ నిమిత్తం అత్యవసరంగా ఏ నెగటివ్ రక్తం అవసరం అని సామాజిక మాధ్యమాలలో తెలుసుకున్న బ్లడ్ డోనర్స్ గ్రూప్ సభ్యులు ఉలవపాడు కి చెందిన కందుకూరు టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేసే కానిస్టేబుల్ నల్లగంగుల అనిల్ ,కందుకూరు మున్సిపాలిటి లోని కాకుమాని వారి పాలెం గ్రామానికి చెందిన దూదిపల్లి మహేష్ లు వెంటనే స్పందించి కందుకూరు నుండి విజయవాడ వెళ్లి రక్త దానం చేశారు.ఈ సందర్భంగా అత్యవసర సమయంలో వెంటనే స్పందించి రక్తదానం చేసిన చేసిన అనిల్,మహేష్ లకు పేషెంట్ తరపు బంధువులు కతజ్ఞతలు తెలిపారు. కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చన్నా వెంకట రామాంజనేయులు అభినందనలు తెలిపారు.

రక్తదానం చేసిన కానిస్టేబుల్ అనిల్

-అవార్డులు అందుకుంటున్న కందుకూరు చిన్నారులు

గిన్నిస్ వరల్డ్ రికార్డు సొంతం

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు పట్టణం శ్రీ నటరాజ నాట్యమండలి సరస్వతి నాట్య సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 2 న నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమం విజయవంతమైంది. నాట్య గురువు టి.వి. దత్తేశ్వరి శిష్యబందం తమ అపూర్వ నాట్య ప్రావీణ్యంతో ప్రపంచస్థాయి ప్రతిభను చాటుతూ గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సొంతం చేసుకున్నారు. చిన్న వయసులోనే ఇంత గొప్ప ఘనత సాధించడం కందుకూరు ప్రాంతానికే కాకుండా తెలుగు రాష్ట్రాలకు గర్వకారణంగా నిలిచింది.ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధనకు సంపూర్ణ సహకారం అందించిన హెచ్ఆర్‌సి డిపార్ట్‌మెంట్ సౌత్ జోనల్ ఇన్‌చార్జ్ కె. ప్రేమ్ కుమార్‌కి దత్తేశ్వరి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్‌పి బాలసుబ్రమణ్యం

నిబంధనలు పాటించాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి-కందుకూరు

ఈనెల 31 రాత్రి నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి కందుకూరు సబ్ డివిజన్‌లోని కందుకూరు టౌను, కందుకూరు రూరల్, ఉలవపాడు, గుడ్లూరు, లింగసముద్రం,వలేటివారిపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని సెంటర్లలో పికెట్లు ఏర్పాటు తోపాటు పెట్రోలింగు నిర్వహించడం, డ్రోన్ కెమెరాతో నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని కందుకూరు డిఎస్పీ బాలసుబ్రమణ్యం తెలిపారు.ఆదివారం అయన విలేకర్లతో మాట్లాడారు. రోడ్లమీద కేకులు కట్ చేస్తూ న్యూసెన్స్ క్రియేట్ చేస్తూ ప్రజలకి ఇబ్బంది కలిగించే 'వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.రోడ్డు మీదగానీ, భహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తామన్నారు.ఎవరైనా 31 రాత్రి అనుమతి లేకుండాడిజెలు, సవుండ్ సిస్టంలు ఉపయోగించిన వాటిని సీజ్ చేసి, సంబందించిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సిఐ అన్వర్ బాషా,గుడ్లూరు సిఐ మంగారావు పాల్గోన్నారు.

31వ డివిజన్ 'భ.ని.కా' నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-నెల్లూరు

రూరల్ నియోజకవర్గ పరిధిలోని 31వ డివిజన్ భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నికైయింది. ఆదివారం ఆ డివిజన్ పరిధిలోని ఎల్‌బిఎస్ నగర్‌లో భవన నిర్మాణ కార్మిక సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు బి.నాగేశ్వరరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం రూరల్ కార్యదర్శి ఎస్‌కె ఖలీల్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను ఒకే ఒక కలం పోటుతో 4 లేబర్ కోడ్స్‌గా మార్చివేసిందన్నారు. ఈ నిర్ణయం తీసుకొనే సమయంలో కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో కనీసం చర్చలు సైతం నిర్వహించకపోవడం దారుణమన్నారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయం కార్మికుల హక్కులను కాలరాయడమేనన్నారు. గతంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ,పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాలను కేంద్రం మార్పుచేయడం అత్యంత దుర్మార్గమన్నారు. డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత 18వ మహాసభలను జయప్రదం చేయాలని ,ఈ సందర్భంగా 4వ తేదిన జరిగే భారీ ర్యాలీలో పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం 11 మందితో నూతన కమిటీ ఎన్ను కోవడం జరిగింది .అధ్యక్ష, కార్యదర్శులుగా రాజకుమార్ ,కనకరాజు ఎన్నికయ్యారు. ఆఫీస్ బేరర్స్ గా సేవ కుమార్. పుస్తె హరి ముఖం. త్యాగరాజు.తో కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక చేసింది. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం. ఎస్‌కె రహీం తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ సభ్యులు..

నేటి నుంచి 'డయల్ యువర్ ఎస్ఇ'

ప్రజాశక్తి-నెల్లూరు :వినియోగదారుల సమస్యలకు సత్వరమే పరిష్కారం చూపించే లక్ష్యంతో నేటి నుంచి ప్రతి సోమవారం విద్యుత్ భవన్‌లో డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు విద్యుత్తు శాఖ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.రాఘవేంద్రం అన్నారు. ఆదివారం ఈ మేరకు పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌరవనీయులు లోతేటి శివశంకర్ ఐఎఎస్ ఆదేశాల మేరకు, నేటి నుండి ప్రతి సోమవారం "డయల్ యువర్ ఎస్.ఈ." కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

వైసిపిలో పదవుల ఉత్సాహం..

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగర వైసిపిలో పదవులు లభించిన వందలాది విద్యార్థి విభాగం నేతలతో కోలాహలంగా మారింది. విద్యార్థి విభాగం నేత చంద్రారెడ్డి ఆధ్వర్యంలో 500 మంది కార్యకర్తలు హాజరై ఎంఎల్‌సి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డికి ఘన సన్మానం చేశారు. గజమాలతో.. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిని, పర్వత రెడ్డి రాణా ప్రమోద్‌రెడ్డిని..నేతలను సత్కరించారు. పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో వైసిపి పనిచేస్తున్న ప్రతి కార్యకర్త కు.. సముచిత స్థానం,గౌరవం కల్పిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా విద్యార్థి విభాగం నేత చంద్రారెడ్డిని.. వైసిపి నెల్లూరు నగర విద్యార్థి విభాగం అధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు. మొదటి నుంచి పార్టీ కోసం ఎంతో శ్రమిస్తున్న.. నేత చంద్రారెడ్డి అని కొనియాడారు. చంద్రారెడ్డి భవిష్యత్తులో.. మరింత ఉన్నత నాయకత్వాన్ని చేపట్టాలని ఆకాంక్షించారు. వైసిపి స్టేట్ సెక్రెటరీ కోటేశ్వర రెడ్డి, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు మజ్జిగ జయ కష్ణారెడ్డి, జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి.. 9 వ డివిజన్ ఇంచార్జ్ ధనుజా రెడ్డి, వైసిపి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి పర్వతరెడ్డిని సన్మానిస్తున్న విద్యార్థి నాయకులు

'శ్రామిక ఉత్సవ్.. 'అదుర్స్'

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

జిల్లాలోని తోటపల్లిగూడూరు మండలం నరు కూరులో నిర్వహించిన శ్రామిక ఉత్సవ్' ఆద్యంతం ప్రేక్షకుల నోట 'ఆదుర్స్' అనిపించింది. డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4వ తేదీ వర కు విశాఖపట్నంలో జరుగుతున్న సిఐటియు 18 వ అఖిలభారత మహా సభలను జయప్రదం చేయాలని కో రుతూ ఆదివారం నరుకూరు సెంటర్‌లో ర్యాలీ జరిగింది. ర్యాలీ నరుకూరు సెంటర్ నుండి ప్రారంభమై పే డూరు, కష్ణారెడ్డిపాలెం,ఇస్కపా లెం, తోటపల్లి గూడూరు వరకు జరిగింది. ఈ సందర్భంగా సాంస్కృతి క కార్యక్రమాలు "టిపి గూడూరు శ్రామిక ఉత్సవ్" పేరుతో వివిధ కళా రూపాలను ప్రదర్శించారు. అందులో భాగంగా మహిళలు కోలాటం, పిల్లలు కర్రసా ము వంటి కార్యక్రమాలు నిర్వహించారు.ఈ ఉత్సవాలకు సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా నేతృత్వం వహిస్తున్నారు. నరుకూరు సెంటర్ నుంచి మొదలైన మహిళలు, కార్మికుల కోలాటం పేడూరు, కష్ణారెడ్డి పాలెం,ఇసుక పాలెం వరకు ఉత్సాహభరితంగా సాగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి మారుబోయిన రాజా మాట్లాడుతూ శ్రామిక వర్గ సంస్కతిని పెంపొందించేందుకు ఈ 'శ్రామిక్ ఉత్సవ్' యుద్ధభేరి మోగించిందన్నారు.

కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈపూర్ లక్ష్మయ్య మండల కమిటీ సభ్యులు బండి శౌరి ఇనమాల కొండయ్య మోచర్ల రాజయ్య మహిళా సంఘం నాయకులు కందిపాటి రమణమ్మ రైతు సంఘం నాయకులు చింతా రామ సుబ్బయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు అన్నం పుట్టయ్య సిఐటియు మండల అధ్యక్షులు ఎస్కే మస్తానమ్మ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మధు సూదనమ్మ ఆటో కార్మిక సంఘం నాయకులు ఆరని గోపి ఇంద ూకూరుపేట ఆటో యూనియన్ నాయకులు దయాసాగర్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

ఆకట్టుకున్న చిన్నారి కర్రసాము

ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేత

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని టిడిపి కార్యాలయంలో "సుపరిపాలనలో తొలి అడుగు" అనే నినాదంతో నిర్వహించిన సన్మాన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కావలి నియోజకవర్గ ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి పాల్గొని, పార్టీకి పనిచేసిన ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ టిడిపి విజయాల వెనుక కార్యకర్తల అంకిత భావమే ప్రధానశక్తిగా నిలిచిందన్నారు. పార్టీ కోసం పగలు - రాత్రి తేడా లేకుండా కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఈ గుర్తింపు చెందుతుందన్నారు. రాష్ట్ర రాజకీయాల్లో భవిష్యత్తు నాయకులుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు నిలుస్తారని ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి అన్నారు. అనుభవంతో కూడిన పాలనకు చంద్రబాబు నాయుడు ప్రతీకగా ఉంటే, యువత ఆశయాలను ప్రతిబింబించే నాయకుడిగా లోకేష్ బాబు ఎదుగుతున్నారని పేర్కొన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని, వారి కష్టం, త్యాగం వల్లే ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని ఎంఎల్ఎ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే ఐక్యత, ఇదే నిబద్ధతతో ముందుకు సాగితే కావలి నియోజకవర్గంలో టిడిపి మరింత బలపడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలున్నారు.

సిసి రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : రాష్ట్రంలో నిధులు కొరత ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వడ్డీలు చెల్లిస్తూ అభివృద్ధి సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వాసిలి గ్రామంలో జాతీయ రహదారి నుంచి వాసిలి గ్రామం వరకు సుమారు రూ.49 లక్షలతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా నిర్మించతలపెట్టిన సిసిరోడ్లకు శంకుస్థాపన, పూర్తయిన రోడ్లకు ప్రారంభోత్సవం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ప్రారంభించారు. అనంతరం మంత్రి ఆనం మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో సుమారుగా ఐదు లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు ద్వారా చివరి ఆయకట్టు భూములు కూడా వ్యవసాయ అమోదయోగ్యం పొందడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ బి.పావని, తహశీల్దార్ పద్మజ కుమారి, పంచాయతీరాజ్ డిఇ సుధాకర్ రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

31న మంత్రి ఆనం పర్యటన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన అనుమసముద్రంపేట మండల కేంద్రంలో ఎన్‌డిఎ కూటమి పాలనలో మంజూరైన పలు అభివృద్ధి పనులతో పాటు, సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల కార్యక్రమంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి డిసెంబర్ 31వ తేదీ బుధవారం పర్యటించనున్నారని, ఎపి విద్యా మౌలిక సదుపాయాల డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి ఎఎస్‌పేట మండల కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరు అదుగుకు విలేకరులతో మాట్లాడుతూ ఉదయం 8 గంటలకు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, 9:30 గంటలకు శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ స్వామివారి దర్గాలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొంటారని, 10 గంటలకు కస్తూరిబా గాంధీ విద్యాలయం, మోడల్ స్కూల్లో 340 లక్షలతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, 10:30 గంటలకు రూ.42 లక్షలతో నిర్మించిన నూతన వెల్‌నెస్ హెల్త్ సెంటర్ భవనాలను, ఆదేవిధంగా మరొక రూ.42లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించి, రూ.51 లక్షలతో జెజెఎం నిధులతో నిర్మించనున్న మంచినీటి పథకానికి శంకుస్థాపన కావిస్తారని, 11 గంటలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఉజ్వల పథకం ద్వారా అందిస్తారని, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో అవార్డులు పొందిన పలువురిని అభినందిస్తారని, అనంతరం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారితో సమావేశాన్ని నిర్వహిస్తారని తెలియజేశారు.

కావలిలో కార్పొరేట్ వైద్యసేవలు

ప్రజాశక్తి-కావలి : గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన కార్పొరేట్ వైద్యాన్ని చేరువ చేయడమే లక్ష్యంగా నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కావలిలో తమ సేవలను విస్తరించిందని నెలలో 15 రోజులు పాటు కావలిలో స్పెషలిస్ట్ వైద్యులు కావలికి వచ్చి వైద్యసేవలు అందించనున్నట్లు మెడికవర్ హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ జి.రంజిత్ రెడ్డి తెలిపారు. ఆదివారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్ నందు డాక్టర్ కోశోరెడ్డి (వర్గాలాజిస్ట్), డాక్టర్ జయరాం (కార్డియాలజిస్ట్)తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. నెల్లూరు వంటి దూరప్రాంతాలకు వెళ్లకుండానే పట్టణ, గ్రామీణ ప్రాంత రోగులకు వైద్యసేవలు అందించనున్నట్లు తెలిపారు. నిపుణులైన సూపర్ స్పెషాలిటీ వైద్యులతో ప్రతినెలలో సోమవారం, గురువారం శనివారాలలో కావలిలోని ఉమాదేవి హాస్పిటల్, రవికాంత్ హాస్పిటల్, భానుప్రకాష్ హాస్పిటల్, అల్లాన్ హాస్పిటల్, చంద్రశేఖర్ క్లినిక్‌లలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. తక్కువ ఖర్చులో కూడిన ఈ కార్పొరేట్ వైద్యాన్ని ప్రజలు వినియోగించుకోవాలని తమ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఐక్యతతో బలోపేతం..

ప్రజాశక్తి-కావలి : కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులస్తులు ఐక్యంగా ఉండి బలోపేతం అవుదామని ఎపి కాపు జెఎసి వ్యవస్థాపక అధ్యక్షులు ఆమ్మ శ్రీనివాస్ నాయుడు పిలుపునిచ్చారు. కావలి పట్టణంలోని లేక్ వ్యూ హోటల్లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో కావలి నియోజకవర్గ నూతన కమిటీని ఆయన నియమించారు. కావలి నియోజకవర్గ కాపు జెఎసి అధ్యక్షులుగా తోట రాజేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షులుగా పాలకం హరికృష్ణ, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులుగా పాలదుగు వెంకటేశ్వర రావు, కావలి పట్టణ అధ్యక్షులుగా మామిడాల సాయికుమార్, ఉపాధ్యక్షులుగా రామిశెట్టి శ్రీనివాసులు, కావలి రూరల్ మండల అధ్యక్షులుగా అమిరిశెట్టి శ్రీహరి, కావలి నియోజకవర్గ లీగల్ అధ్యక్షులుగా బచ్చు వెంకట మధుసూదన రావు, పట్టణ యువజన ఉపాధ్యక్షులుగా కటారి వెంకటేష్, పట్టణ యువజన అధ్యక్షులుగా నెల్లూరు సాయి సుభాష్, నియోజక వర్గ యువజన అధ్యక్షుడిగా కత్తుల కిరణ్ నాయుడు, కావలి రూరల్ మండల యువజన అధ్యక్షుడుగా అలపాటి గోపీకృష్ణ, కావలి నియోజకవర్గ కన్వీనర్‌గా పసుపులేటి మహేష్‌లను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాపు నాయకులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతే లక్ష్యం

ప్రజాశక్తి-కావలి : మహిళా సాధికారతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ప్రతిబింబంగా, కావలి మండల మహిళా సమాఖ్య 20వ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన ఎంఎల్ఎకు అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, పొదుపు మహిళలు ఘన స్వాగతం పలికారు. వెలుగు కార్యాలయం వద్ద పొదుపు మహిళలు ఏర్పాటు చేసిన రంగురంగుల ముగ్గులను ఎంఎల్ఎ పరిశీలించారు. మహిళల సృజనాత్మకత, కళాత్మక అద్భుతంగా ఉందని ప్రశంసిస్తూ, మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. అనంతరం డి.ఆర్.డి.ఎ. పొదుపు సంఘాల కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ఎంఎల్ఎ సందర్శించారు. కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పొదుపు మహిళలకు రుణాలు పంపిణీ చేసి, వారి ఆర్థిక స్వావలంబన దిశగా ఇది కీలక అడుగుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ముగ్గుల పోటీల్లో విజేతలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఎంఎల్ఎ చేతుల మీదుగా కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో మహిళా సమాఖ్య సభ్యులు, పొదుపు సంఘాల ప్రతినిధులు, డి.ఆర్.డి.ఎ. అధికారులు, వెలుగు సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

విజేతలకు నగదు బహుమతులు

ప్రజాశక్తి-కావలి : వివిఆర్ ఆర్గనైజేషన్ వారు10త్ క్లాస్ మాథ్స్, సైన్స్ అండ్ సోషల్ టాలెంట్ టెస్ట్‌ను ఆదివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విశ్వశాంతి స్కూల్లో నిర్వహించారు. దానికి ముఖ్యఅతిథిగా రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నెల్లూరు సుధాకర్ దేవి పాల్గొన్నారు. ఇంకా ఆర్గనైజర్ ప్రసాద్, భాషా, శ్రీనివాసులు, మాల్యాద్రి, సాయి, రమేష్, కళ్యాణ్, సునీల్, బిరంజీవి, తదితరులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్‌కు జిల్లాలో ఉండే 181 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 27మంది విజేతలకు బహుమతి ప్రదానం చేయబడిందన్నారు. మొదటి బహుమతి సాయి రిత్విక్ మినర్వ స్కూల్, రెండవ బహుమతి మనస్విని బ్రిమ్మట్టం స్కూల్ మరియు మూడో బహుమతి అక్షయ్ రెడ్డి స్కూల్ వారు పొందారు. వీరి ముగ్గురికి అమరా యరగిని గుప్తా, శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ ఓల్డ్ టౌన్ కావలి, చెన్ ట్యూషన్ పాయింట్ వెంగళరావు నగర్ వారు నగదు బహుమతి కూడా ఇచ్చారు.

తల్లీబిడ్డకు ఆదరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : కట్టుకున్న వాడు భార్యకు అనారోగ్యం ఉందని తెలిసి బిడ్డను వదిలేసి మోసం చేసి వెళ్లిపోగా తల్లీ బిడ్డను ఆదరించేవారు లేక తల్లీ 30 రోజుల పసిపాప ఆకలితో అలమటిస్తూ దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న తల్లీబిడ్డ గురించి ఒంగోలు సఖీ ద్వారా తెలుసుకున్న బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణకేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టెపల్లి సింహాద్రి రావు భవాని ఆదరణ కేంద్రంలో తల్లి బిడ్డకు ఆశ్రయం కల్పించారు. ఈ సందర్భంగా సింహాద్రిరావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఆదరణకేంద్రంలో ఎంతోమందిని ఆదరించి పెంచి పెద్దచేసి సమాజంలో ప్రయోజకులుగా తయారు చేశామని, నాగలక్ష్మి పసిపాప బాధ్యత తీసుకున్నామని, తల్లి బిడ్డను కాపాడుకుంటామని తన సంబంధీకులు వివరాలు తెలుసుకుంటున్నామని, తమ వివాహ వార్షికోత్సవం రోజున ఇటువంటి భాగ్యం కలిగినందుకు తల్లీబిడ్డకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి

- కమిషనర్ వై.ఒ. నందన్

ప్రజాశక్తి-నెల్లూరు

నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో నూతన భవనాలు, అపార్టుమెంట్లు నిర్మాణ పనులు చకచకా సాగుతున్నాయి. నూతన భవన నిర్మాణాలకు, టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి అనుమతులు తీసుకోవాల్సి ఉంది. ఇదిలా ఉంటే నూతన భవన నిర్మాణం కోసం టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా ప్లానింగ్‌లో చూపించిన కొలతలకు పూర్తిగా విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ నిర్మాణాలపై కార్పొరేషన్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో కమిషనర్ వై ఒ నందన్ మాటల్లో ...

ఇంటర్వ్యూ

ప్రశ్న. టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి అనుమతులు తీసుకున్న వాటికి విరుద్ధంగా భవన నిర్మాణాలు జరుగుతున్నాయన్న వాదనలు వినిపిస్తున్నాయి. కొన్ని డివిజన్లలో వీధి రోడ్లను భవన యజమానులు ర్యాంపులు, మెట్లు తదితర నిర్మాణాలు చేపట్టి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నారు. వీటన్నింటి నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. నగర పాలక సంస్థలోని టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా నగరంలో నిర్మించిన అన్ని భవనాలకు ఫార్టిఫైడ్ దాఖలు చేయాలని సిబ్బందికి సూచనలు చేశాం. ఫార్టిఫైడ్ దాఖలా అనంతరం తీసుకోవాల్సిన చర్యలను వేగవంతం చేస్తున్నాం. ప్రధాన డ్రెయిన్ కాలువలపై ఎలాంటి ర్యాంపులు, మెట్లు తదితర నిర్మాణాలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని సిబ్బందికి సూచనలు చేశాం. డ్రెయిను కాలువల పూడికతీత పనులకు అటువంటి నిర్మాణాలు అడ్డంకిగా మారకుండా పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నాం. నగరంలో నెల్లూరు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం వారి అనుమతుల ప్రకారమే భవనముల నిర్మాణం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని, నిర్మాణాలను పిల్లర్ స్టేజిలోనే గుర్తించి అనుమతుల ప్రకారం నిర్మిస్తే వెంటనే నిర్మాణ పనులను నిలుపుదల చేయవలసినదిగా ఆదేశించాం. ట్రాఫిక్‌కు అడ్డంకిగా రోడ్లపై ఉన్న ర్యాంపులను తొలగించేలా చర్యలు తీసుకోవాలని, అదే సమయంలో వీధులలో ఉన్న నిరుపయోగమైన వాహనాలను పోలీసు వారి సహాయంతో వెంటనే తొలగించి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా తగు చర్యలు తీసుకున్నాం. నగరవ్యాప్తంగా పోస్టర్లు, ఫ్లెక్సీలు లేకుండా పర్యవేక్షిస్తూ, అనుమతులు లేని ప్రచార సామాగ్రిని వెంటనే తొలగించాలని ఆదేశాలు జారీ చేశాం.

ప్రశ్న. నగరంలోని కొన్ని డివిజన్లలో పార్కుల్లో మౌలిక వసతులు లేకపోవడంతో నిరుపయోగం దర్శనమిస్తున్నాయి. కొన్నిపార్కుల్లో పిల్లలు సేద తీరేందుకు, ఆటలాడు కొనేందుకు అవసరమైన ఆట వస్తువులు, క్రీడా పరికరాలు, వ్యాయామ సౌకర్యాలు, పాదచారుల ట్రాక్, పచ్చదనం, పెయింటింగ్, బెంచీలు అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. ఈ సమస్య పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జవాబు. పట్టణ పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ఆలోచనల మేరకు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని పార్కుల్లో జిమ్ పరికరాలు, పచ్చదనం, పెయింటింగ్ తదితర మౌలిక వసతులను కల్పించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నాం. 4, 5, 9వ డివిజన్ పరిధిలోని జాకీర్ హుస్సేన్ నగర్, రేబాల వారి వీధి పరిసర ప్రాంతాలలో పార్కులను అభివృద్ధి చేసి పార్కుల్లో అవసరమైన ఆట వస్తువులు, క్రీడా పరికరాలు, వ్యాయామ సౌకర్యాలను, పాదచారుల ట్రాక్, పచ్చదనం, పెయింటింగ్, బెంచీలు తదితర మౌలిక సదుపాయాలను కల్పించి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పార్కులను అభివృద్ధి చేసి త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నాం.

ప్రశ్న. నగరంలో ప్రధానంగా దోమల సమస్య ఎక్కువగా ఉంది. ఈ దోమల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు. గతంలో దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమం చేపట్టేవారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం నగర పాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్నట్లు ఎక్కడా కనిపించడం లేదు. మీ హయాంలో అయినా దోమల నివారణకు చర్యలు తీసుకుంటారా..?

జవాబు. నగరవ్యాప్తంగా ప్రణాళికాబద్ధమైన పారిశుధ్య నిర్వహణకు, దోమల నిర్మూలనకు ప్రతిష్టాత్మక చేపట్టిన భూగర్భ డ్రెయిను వ్యవస్థలో అన్ని గృహాలను అనుసంధానం చేసి, పరిశుభ్రమైన నగరంలా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రధాన డ్రెయిను కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత క్రమం తప్పకుండా జరపాలని సూచించారు. అవసరమైన అన్నిప్రాంతాల్లో డ్రెయిను కాలువల నిర్మాణాలకు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించాం. దోమల నివారణలో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ఖాళీ స్థలాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నామని, ప్రతిఒక్కరూ తమ స్థలాల చుట్టూ ప్రహరీ నిర్మాణం, గేటు ఏర్పాటు, తగిన రక్షణ చర్యలను తీసుకుంటూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు దోహదపడాలని సూచనలు చేశాం.

సిపిఎం సభ్యుడి మృతి బాధాకరం

ప్రజాశక్తి-మర్రిపాడు

నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

సిపిఎం సభ్యుడు దేవినేని చిన సుబ్బరాయుడు (76) శనివారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, మండల కార్యదర్శి రహంతుల్లా, మండల వ్యవసాయ సంఘం కార్యదర్శి సుధాకర్, మహమ్మద్ గౌష్ పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల సమావేశాలలో పాల్గొంటూ రైతులకు పలు సూచనలు సలహాలిచ్చేవారు. పార్టీ ప్రతిష్ట కోసం శ్రమించే వారన్నారు. వారి మృతి మండల సిపిఎం పార్టీకి తీరని లోటన్నారు. వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

డాక్టర్ ప్రభాకర్ నాయుడుకు ఎంఎల్ఎ కృష్ణారెడ్డి పరామర్శ

ప్రజాశక్తి-కావలి

పరామర్శిస్తున్న ఎంఎల్ఎ

ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొంది న అనంతరం కావలి పట్టణం 12వ వార్డు, సాయిబాబా గుడి సమీపంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రభాకర్ నాయుడును ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. డాక్టర్ ప్రభాకర్ నాయుడు ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న ఎంఎల్ఎ, ఆయన త్వరగా పూర్తిగా కోలుకొని మళ్లీ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో డాక్టర్ ప్రభాకర్ నాయుడు సేవలు అమూల్యమైనవని ప్రశంసించారు. 'మీ సేవలు కావలి ప్రజలకు ఎంతో అవసరం. త్వరగా కోలుకొని మళ్లీ పాత ఉత్సాహంతో ప్రజలకు సేవ చేయాలి' అని ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి ధైర్యం తెలిపారు. ఎంఎల్ఎ ఆత్మీయ పరామర్శతో డాక్టర్ ప్రభాకర్ నాయుడు భావోద్వేగానికి లోనయ్యారు. తమ నివాసానికి వచ్చిన ఎంఎల్ఎకు ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా, ఒక కుటుంబ సభ్యుడిలా వచ్చి పరామర్శించడం తనకు ఎంతో ధైర్యాన్నిచ్చిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్

పాణేం విజయ్ సంతాప సభ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : గత 25 సంవత్సరాలు విద్యుత్ రంగంలో విశేష సేవలు అందించి విద్యుత్ ప్రమాదానికి గురై పాణేం విజయ్ మృతి చెందడం బాధాకరమని సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్ అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని చెర్లో రమణారెడ్డి భవన్ (సిపిఎం కార్యాలయంలో) పానం విజయ్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జి వి శివప్రసాద్ మాట్లాడుతూ గత 25 సంవత్సరాల కాలం పాటు విద్యుత్ రంగంలో కాంట్రాక్ట్ కార్మికుడిగా పర్మినెంట్ ఉద్యోగిగా లైన్‌మెన్‌గా సేవలందించి విధి నిర్వహణలో చనిపోయిన పాణేం విజయ్ సంతాప సభ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జివి శివప్రసాద్, యునైటెడ్ సిటీ ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ ఓంకారం, ఎస్.విజయ రామిరెడ్డి, మండల కార్యదర్శి ఏ మహేష్, సిపిఎం టౌన్ కార్యదర్శి కే డేవిడ్ రాజు, నాయకులు షేక్ మస్తాన్, ఎం.ప్రతాప్, ఎస్.వెంకటేశ్వర్లు, విజయ్ కుటుంబ సభ్యులు నిరంజన్, పెంచలనరసయ్య, హరిబాబు, బంధువులు, సహోద్యోగులు కార్మికులు తదితరులున్నారు.

జెవివి స్టిక్కర్ క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జెవివి సభ్యులు

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలో రవి నర్సింగ్ హోమ్‌లో అధ్యక్షులు తోట. వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఆదివారం విస్తృత కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కావలి పట్టణ ప్రముఖ డాక్టర్, కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ.రవికుమార్‌తో జె.వి.వి-2026 స్టిక్కర్ క్యాలెండరు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వరుసగా గౌరవాధ్యక్షులు, అధ్యక్షులు డాక్టర్ బెజవాడ.రవికుమార్, తోట.వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్యక్రమంలో కావలి పట్టణ జె.వి.వి. ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి. హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జిల్లా ఉపాధ్యక్షులు పాపిశెట్టి.జానకిరామ్, జె.వి.వి. సీనియర్ నాయకులు ఆకుల. రమణయ్య, ఉపాధ్యక్షులు కె.హరినార పరెడ్డి, శ్రీకర్ల. వెంకయ్య, సి.కల్లయ్య, కార్యదర్శులు గాదిరెడ్డి. మురళీకృష్ణ, రాయపాటి. దిలీప్ కుమార్, అమిరిశెట్టి. హజరతయ్య, రాచగిరి. బాబ్జి, కె.జాన్, కార్యవర్గ సభ్యులు షేక్. మొహమ్మద్ రఫీ, పి.వి.ఎన్. సుధాకర్ రావు, ఎం.మాలకొండారెడ్డి. దామిశెట్టి. బాలసురేంద్రనాథ్ పాల్గొన్నారు.

సిఐటియు మహాసభల జయప్రదానికి పిలుపు

మాట్లాడుతున్న ఎం.మోహన్‌రావు

ప్రజాశక్తి-కావలి

డిసెంబర్ 31వ తేదీ నుంచి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా మాజీ కార్యదర్శి ఎం.మోహన్ రావు విజ్ఞప్తి చేశారు. కావలిలోని కామ్రేడ్ శివరామ సుబ్బయ్య భవన్లో ఆదివారం జరిగిన సిఐటియు కావలి పట్టణ జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జనవరి 4వ తేదీ విశాఖపట్నంలో మహాసభలు ముగింపు సందర్భంగా భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగుతాయని కార్మికులు ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దు చేసిన 29 కార్మిక చట్టాలను పునరుద్ధరించాలన్నారు. ఉద్యోగులు కార్మికులు పోరాడి బ్రిటీష్ ప్రభుత్వ హయాంలోనే 1926 ట్రేడ్ యూనియన్ చట్టాన్ని సాధించుకు న్నారని, పారిశ్రామిక వివాదాల చట్టం,కనీస వేతనాలు, 8 గంటల పని దినం, ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, బోనస్ తదితర చట్టాలను సాధించుకున్నారని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు, పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తూ, ఈ చట్టాలను రద్దు చేసిందని, ఈ చట్టాల స్థానంలో లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని ఈ లేబర్ కోడ్‌లు కార్మికులకు ఉద్యోగులకు తీవ్ర నష్టం కలిగిస్తాయని వెంటనే ఈ లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికచట్టాలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. సిఐటియు కావలి పట్టణ ఉపాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ సిఐటియు మహాసభలు జయప్రదం అయ్యేందుకు ప్రతిఒక్కరూ ఆర్థికంగా హార్థికంగా తోడ్పాటు అందించి మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో స్థానిక ట్రేడ్ యూనియన్, ఉద్యోగ సంఘాల నాయకులు వి.మల్లికార్జున రావు, శ్రీనివాసులు, ఎస్.వెంకయ్య, వేణు, జి.ప్రవీణ్, ఎం.పోలయ్య, పి చిన్నమ్మ, అలేఖ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో బద్వేల్ టర్నింగ్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ డిసెంబర్ 31వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని, జనవరి 4వ తేదీ జరిగే మహాకార్మిక ప్రదర్శన, బహిరంగ సభలో అన్నిరంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు వేము పెంచలయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జక్రయ్య, సిఐటియు మండల అధ్యక్షులు మీరా మొహిద్దిన్, సిఐటియు మండల ట్రెజరర్ నాగమణి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనంతసాగరం ప్రాజెక్ట్ కార్యదర్శి సునీత, ఆశావర్కర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్షురాలు వసంత, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సుబ్బమ్మ, భారతి, విజయలక్ష్మి, సునీత, ప్రభావతి, మహబూబ్ జాన్, ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు అక్కమ్మ, వరలక్ష్మీ, బుజ్జమ్మ తదితరులు, అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాశకి-ఆత్మకూరు అర్బన్ : విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలు జయప్రదం చేయాలని ఆత్మకూరు సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య అన్నారు. ఆదివారం ఆత్మకూరు పట్టణంలోని మహాసభలను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికులతో కలసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం సిఐటియు నిత్యం పోరాటాలు కొనసాగిస్తుందని గుర్తు చేశారు. ఈ అఖిలభారత మహాసభలు ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటిసారిగా నిర్వహిస్తున్నట్లు నాగయ్య తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి మహేష్, యుటిఎఫ్ నాయకులు బరిగ శీనయ్య, భవన నిర్మాణ కార్మికుల జిల్లా కమిటీ సభ్యురాలు గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

220 ఎఐ కంటి అద్దాలు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ (చేజర్ల)

ఎఐ కంటి అద్దాలు అందజేస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

పుట్టు గుడ్డి తోటి 80నుండి 100శాతం దృష్టి లోపం ఉన్న వారికి చూపు కనిపించేలా ఎఐ కళ్ళజోళ్ళు అందించి వారి ఉదారతను చాటుకున్నారని కిమ్స్ ఫౌండేషన్, అచల గ్రూపు ప్రతినిధులను రాష్ట్ర దేవాదాయ ధర్మశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కొనియాడారు. ఆదివారం ఆత్మకూరు నియోజకవర్గం, చేజర్ల మండలంలోని మాముడూరు గ్రామంలోని అబ్బూరి మహాలక్ష్మి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీచార్జ్ సెంటర్, అచల గ్రూప్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కిమ్స్ ప్రతినిధులు అచల గ్రూపు నిధులతో కలసి జ్యోతి ప్రజ్వలన అనంతరం మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రూ.30వేల విలువైన ఎఐ కళ్ళజోళ్ళు పరికరాలను తొలివిడతగా జిల్లాలోని మాముడూరు గ్రామంలో 220 మందికి అందజేయడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటులో కిమ్స్ సిబ్బంది, అచలా గ్రూపు సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యను మరింత ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు మొబైల్ ఫోన్లను అందజేయడం జరుగుతుందని అందులో భాగంగా నేడు ఆత్మకూరు, ఎఎస్‌పేట, సంగం, చేజర్ల మండలాలకు కలిపి 266మందికి మర్రిపాడు, అనంతసాగరం మండలాలు కలిపి 160మందికి స్మార్ట్ ఫోన్లు అందజేయనున్నారు. కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ బొల్లినేని కృష్ణయ్య మాట్లాడుతూ మహాభారతంలో ధృతరాష్ట్రుడు శ్రీకృష్ణుని విశ్వరూపం చూడాలని శ్రీకృష్ణుని కోరి శ్రీకృష్ణుని విశ్వరూపం చూసినట్లు తెలిపారు. అచల గ్రూప్ వైస్ ప్రెసిడెంట్ రవితేజ ఎఐ కళ్ళజోళ్ళ పనితీరును నాలుగు విధాలుగా వివరించారు. ఈ సందర్భంగా నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ సంస్థ నుంచి వెంకటరావు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లైండ్ జిల్లా సెక్రెటరీ కోటేశ్వరరావు, విజువల్లీ ఛాలెంజెడ్ అసోసియేషన్ ప్రతినిధి తదితరులు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమని తద్వారా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కళ్ళజోళ్ళు అందజేయడం గొప్ప విషయమని వారి సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు రెవిన్యూ డివిజనల్ అధికారి పావని, ఐసిడిఎస్‌పిడి హేమ సుజన్, బొల్లినేని కృష్ణయ్య సోదరులు భాస్కరరావు, శ్రీనివాసులు, బొల్లినేని ఆసుపత్రి, అచలా గ్రూపు సిబ్బంది, టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

పోటీలను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ కృష్ణారెడ్డి

ప్రజాశక్తి-కావలి : యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో కావలికి గుర్తింపు తీసుకురావాలని కావలి శాసనసభ్యులు కావ్య కష్ణారెడ్డి పిలుపు నిచ్చారు. కావలి పట్టణంలోని శాప్ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న కెసిసి క్రికెట్ టోర్నమెంట్‌ను ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎల్ఎ కృష్ణారెడ్డికి కెసిసి కమిటీ సభ్యులు, క్రీడాకారులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. క్రీడా భిమానుల నినాదాలు, మధ్య మైదానం ఉత్సాహంతో నిండిపోయింది. టోర్నమెంట్ ప్రారంభానంతరం ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి క్రీడాకారులతో కలిసి క్రికెట్ ఆడి సందడి చేశారు. నాయకుడిగా మాత్రమే కాకుండా ఒక క్రీడాభిమానిగా మైదానంలోకి దిగడం యువతను మరింత ఉత్సాహపరిచింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ "చదువు ఎంత ముఖ్యమో, క్రీడలు కూడా అంతే అవసరమన్నారు. శారీరక దృఢత్వం, క్రమ శిక్షణ, పోటీ స్ఫూర్తి క్రీడల ద్వారానే వస్తాయన్నారు. కావలి క్రీడాకారులు రాష్ట్ర స్థాయిని దాటి జాతీయ స్థాయిలో నిలవాలంటే నిరంతర కృషి అవసరం" అని సూచించారు. కావలి క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం తరపున అన్ని విధాల సహకారం అందిస్తామని భరోసానిచ్చారు. శాప్ క్రీడా మైదానాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సహకారంతో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఈ మైదానానికి సంబంధించిన అభివృద్ధి నిధులు త్వరలో మంజూరు కానున్నాయని వెల్లడించారు. క్రీడాకారులు, వాకర్ల సౌకర్యార్థం వాకింగ్ ట్రాక్ నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ నిర్వహించాలంటే ఎంతో కష్టంతో కూడింది టోర్నమెంట్‌ను ముందుంటే నడిపిస్తున్న కెసిసి అధ్యక్షులు సిద్ధు యువతకు అవకాశాలు కల్పించడంలో ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని ఎంఎల్ఎ పేర్కొంటూ ఈ కెసిసి క్రికెట్ టోర్నమెంట్‌లో 80 జట్లు పాల్గొంటున్నాయని, 20 రోజుల పాటు ఈ పోటీలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కెసిసి కమిటీ సభ్యులు, క్రీడాభిమానులు, పార్టీ నాయకులు, యువత పాల్గొన్నారు.

బియ్యం వితరణ

ప్రజాశక్తి - కావలి : కావలి పట్టణం కచ్చేరిమిట్టలో స్థాపించిన మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహణలో ఉన్న బ్లెస్డ్ హోం విద్యార్థుల మధ్య కావలి జవహర్ భారతి కాలేజ్ ఆంగ్ల అధ్యాపకురాలు ఊలగ్లోరీ అనేట్ 78వ జయంతి వేడుకలు ఆదివారం వారి కుటుంబ సభ్యులైన స్మిత సందీప్ సౌజన్యంతో ఘనంగా జరిగాయి. ఈ జయంతి సందర్భంగా హైదరాబాదులో నివాసం ఉంటున్న కుటుంబ సభ్యులు స్మిత సందీప్ బ్లెస్డ్ హోం చిన్నారులకు తన తల్లిగారు అయిన కీర్తిశేషులు ఊల గ్లోరీ ఆనెట్ జ్ఞాపకంగా 25 కేజీలు కలిగిన ఆరు రైస్ బాగ్స్‌ను వితరణ చేయడమే కాక కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు దిలీప్ కుమార్ రాయపాటి, విశ్రాంత వసతి గృహ సంక్షేమఅధికారి షేక్.ఖాదర్ బాషా, కోఆర్డినేటర్ డేనియల్ బాబ్జి, ఎండి.ఆజాం, తదితరులు పాల్గొన్నారు.

శివ శ్రీనివాస్‌ను కలిసిన అళహరి

ప్రజాశక్తి-కావలి : తిరుపతిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమంలో పాల్గొని తిరిగి మంగళగిరి వెళ్తున్న ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, జనసేన ప్రోగ్రాం కమిటీ ప్రెసిడెంట్ కళ్యాణం శివ శ్రీనివాస్ (కేకే)ను మార్గంమధ్యలో కావలి టోల్‌గేట్ వద్ద మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో గౌరవించి, హౌసింగ్ బోర్డు ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారికి జనసేన పార్టీ కావలి నియోజకవర్గం తరపున ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్, జనసేన నాయకులు, వీరమహిళతో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వీరమహిళ కొప్పుల లక్ష్మీ, నాయకులు పొబ్బా సాయి, రుషికేశ్, సుధీర్, మస్తాన్, సాధు శ్రీధర్, శ్రీను, కోడింగారి శ్రీను, డాక్టర్ రవి, శివ, ప్రకాష్, చెంచురామయ్య, వెంకటేశ్వర్లు, నాగేంద్ర, శివ జనసైనికులు, బిసి నాయకులు ప్రసాద్‌రావు, పరిశుద్ధరావు, తదితరులు పాల్గొని సత్కరించారు.

ఎస్‌డిపిఐ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

బుచ్చిరెడ్డిపాలెం పట్టణం 16వ వార్డు కాశీ పాలెం పీర్ల చావిడి వద్ద ఎస్‌డిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్యం శిబిరం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోవూరు అసెంబ్లీ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్‌డిపిఐ నిర్వహించే సేవలో భాగంగా డాక్టర్ నవాజ్ షరీఫ్, మధు లేఖలతో పేదలకు వైద్య సేవలు అందించడం జరిగిందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 150మంది రోగులు సద్వినియోగ పరుచుకున్నారని తెలిపారు. రానున్న కాలంలో ఎస్‌డిపిఐ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు అందిస్తామన్నారు. ఎస్‌డిపిఐ పేదలకు అండగా నిలిచి అన్యాయాలపై పోరాడి వారికి న్యాయం జరిగేలా చూడడమే ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ పటాన్ జాకీర్, ప్రధాన కార్యదర్శులు షేక్.నాయబ్ రసూల్, షేక్ కరిముల్లా, కార్యదర్శి షేక్ అఫ్జల్ పాల్గొన్నారు.

ఎంఎల్ఎకు కుందుర్తి దంపతుల ధన్యవాదాలు

ప్రజాశక్తి-బిట్రగుంట

కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఆశీస్సులతో నెల్లూరు పార్లమెంట్ టిడిపి సెక్రటరీగా నియమితులైన కుందుర్తి విజయ వారి దంపతులు ఆదివారం కావలి పట్టణంలోని టిడిపి కార్యాల యంలో ఎంఎల్ఎను మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ బాధ్యతలు అప్పగించినందుకు ఎంఎల్ఎకు ధన్యవాదాలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతం కోసం కషి చేస్తామని కుందుర్తి విజయ దంపతులు తెలిపారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో టిడిపిని మరింత బలపరిచే దిశగా పనిచేస్తామని స్పష్టం చేశారు. ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు, బాధ్యతలు లభిస్తాయన్నారు. టిడిపి సిద్ధాంతాలు, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా సమిష్టిగా పనిచేయాలని సూచించారు.